**కథ**

**అమీర్‌పేటలో వున్న మా బంధువుల ఇంటికి వెళ్ళి వస్తూ వస్తూ ఆబిడ్స్‌లోని ఓ జ్యూయలరీ షాప్‌లో అడుగుపెట్టాను. శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతానికి లక్ష్మీరూపుకొందామని. "యస్ మేడమ్. ప్లీజ్ కమిన్ మేడమ్" అంటూ ఎంతో మర్యాదగా ఎదురొచ్చి ఆహ్వానించి కుర్చీ ఆఫర్ చేసాడు ఓ సేల్స్‌మ్యాన్. "ఏం కావాలి మేడమ్?" అని ప్రశ్నించాడు ఎంతో పొలైట్‌గా.**

''లక్ష్మీరూపు'' అనగానే అతని ముఖంలో ఒకింత నిరాశ తొంగిచూసింది. ఏ వడ్డాణమో, రాళ్ళగాజులో, రవ్వల నెక్లెసో కావాలని వుంటే అతని ముఖం తళుక్కుమనేదేమో. ''కూర్చోండి'' అంటూ నిర్లిప్తంగా నా ముందు ఓ ముఖమల్ బట్ట పరిచి లక్ష్మీరూపులున్న బాక్స్ ఓపెన్ చేసాడు. ''ఎంతలో కావాలి గ్రామ్ ఆర్ ఆఫ్ గ్రామ్'' అని అడిగాడు. 'ఆఫ్‌గ్రామ్' అనబోయి మళ్ళీ అంతలోనే 'గ్రామ్' అనేసాను.

అతని మనసు మాత్రం ఆ ఎన్నారై చుట్టూనే తిరుగుతోంది. అందుకనే కాబోలు ''ఏది కావాలి మేడమ్'' అంటూ నన్ను తొందరపెట్టడం మొదలుపెట్టాడు. దాంతో నాకు చిరాకు పుట్టి ''ఇది వ్వండి'' అంటూ చకచకా ఒకటి ఫైనలైజ్ చేసాను.

ఓ పన్నెండేళ్ళ కుర్రాడు చేతిలో ట్రేతో అక్కడికి వచ్చి, వెండి గ్లాసుల్లో వున్న కూల్‌డ్రింక్స్‌ని డైమెండ్ సెట్ కొంటున్నవాళ్ళకు, ఆ ఎన్నారైకి ఆఫర్ చేసాడు. కొన్న వస్తువుని బట్టే కూల్‌డ్రింక్

# విపణి వీధి

నా పక్క సీట్లలో ఇద్దరు ఆడవాళ్ళు కూర్చుని వున్నారు. ఆల్‌రెడీ వాళ్ళ అవయవాలన్నీ బంగారు ఆభరణాల తొడుగులతో నిండిపోయి వున్నాయి. అదనంగా అప్పుడు 'రియల్ డైమెండ్ సెట్' కాబోలు చూస్తున్నారు. ''హౌమచ్ ఈజ్ దిస్?'' అన్న ఆమె ప్రశ్నకు ''త్రీలాక్స్ సిక్స్ హండ్రెడ్..ఎప్రాక్స్‌మేట్లీ మేడమ్. ప్యూర్ డైమెండ్స్ మేడమ్. వెరీ నైస్ సెట్'' అన్న సేల్స్‌మ్యాన్ జవాబు నా చెవిలో పడి పక్కకు తిరిగి చూసాను. సన్నటి గోల్డ్ చెయిన్‌తో డైమెండ్ పెండెంట్, సింగిల్ స్టోన్ టాప్స్, రింగ్ ధగధగా మెరుస్తూ నా కళ్ళను మిరుమిట్లు గొలిపాయి.

ఇంతలో షాపు ముందు ఖరీదైన ఓ ఫారిన్ కారు వచ్చి ఆగింది. అందులోనుంచి అందంగా, స్టయిల్‌గా వున్న ఓ నడివయసు స్త్రీ, వాచ్‌మెన్ గ్లాస్ డోర్ తెరవగానే ఠీవిగా నడుచుకుంటూ లోపలికి వచ్చింది. ఆవిడ అలా వచ్చీరాగానే షాప్ యజమాని, సేల్స్‌మెన్‌ల ముఖాలు వీరభద్ర పళ్ళెంలా మారిపోయాయి ఆనందంతో. ఎన్నారయిస్ అంటే అంతేమరి. డబ్బును మంచినీళ్ళలా ఖర్చుపెట్టే వాళ్ళు వ్యాపారస్తుల పాలిటి కామధేనువులూ, కల్పవృక్షాలూ మరి.

ఆ సేల్స్‌మ్యాన్ తప్పనిసరై నా ముందు నిల్చున్నా ఇవ్వటం, మానటం అన్న నిర్ణయాలు అప్పటికప్పటికే జరిగిపోతాయి కాబోలు. అతను పక్కనే వున్నా నాకు మాత్రం కూల్‌డ్రింక్ ఇవ్వలేదు.

నాకు అవమానం అనిపించి చటుక్కున లేచి బిల్ పే చేసి బయటపడ్డాను. నా మధ్యతరగతి ఆర్థిక పరిస్థితిని అందరి ఎదుటా వాళ్ళు అక్కడ వేలెత్తి చూపించినట్లు అవటం నాకు బాధ అనిపించింది. ఎంత వ్యాపారస్థులయినా 'వ్యాపారం' తప్ప మరొక విషయాన్ని వాళ్ళు పట్టించుకోని వ్యక్తులే అయినా మరీ ఇంత 'ఇది'గా ప్రవర్తిస్తారా? మనిషి అన్న తర్వాత అతను వ్యాపారస్థుడయినా మరెవరయినా రవ్వంతయినా 'మనిషితనం' లేకుంటే ఎలా అనిపించింది. మన సంస్కృతి, మన సంప్రదాయం మన అతిథి మర్యాదలు అని లోనుంచి నా అంతరాత్మ సణగటం మొదలుపెట్టింది.

ఆ జ్యూయలరీ షాపులో నాకు జరిగిన అవమానాన్ని ఇంటికొచ్చి మావారితో చెబితే ఆయన నా అవమానాన్ని తనకు జరిగిన అవమానంగా భావించాల్సింది పోయి అదోలా నవ్వారు. ''యూ ఆర్ సో సెన్సిటివ్. వాళ్ళు వ్యాపారస్తులు. వ్యాపారంలో మొహమాటాలూ, మర్యాదలూ ఉండవు''

''ఇది మరీ అన్యాయం కదా?''

''అన్యాయం ఏముంది బిజినెస్ ఈజ్ బిజినెస్. దట్సాల్''

''ఎంత బిజినెస్ అయితే మాత్రం కనీస మర్యాదలు, కొద్దిగానయినా మానవత్వం లేకపోతే ఎలా?''

'యూ ఆర్ సో సెన్సిటివ్' అని నన్ను ఉద్దేశించి పదే పదే అంటుంటారు మావారు. నాకు సంబంధించిన విషయాల్లో ఆయనకు అదొక ఊతపదంగా మారిపోయింది.

మనిషిగా పుట్టాక సెన్సిటివ్ కాకుండా ఎలా ఉండటం? తను సెన్సిటివ్ కాదా, కాదేమో. అయితే ఐదు లక్షల కట్నం కోసం నిక్కచ్చిగా ఆ పెళ్ళి చూపులనాడు అంత పంచాయితీ ఎలా పెడతారు? 'మూడు లక్షలకన్నా ఒక్కపైసా కూడా ఎక్కువ ఇవ్వలేనని' నాన్న ప్రాధేయపడితే, 'ముష్టి మూడు లక్షలకు ప్యూను కూడా దొరకడు' అని ఈయనా, 'లక్షలు లక్షలు ఖర్చుపెట్టి ఇంజనీరింగ్ చదువూ, బోలెడు కంప్యూటర్ కోర్సులు చదివించాను. పెట్టుబడి కూడా రాకుంటే మగపిల్లవాడ్ని కని ఏం లాభం' అని మామగారూ సంతలో పశువును పెట్టుకుని బేరమాడినట్లు బేరమాడారు. 'పెళ్ళంటే వ్యాపారమా? అంతకు మించి మరేమీ కాదా?' అని ప్రశ్నల మీద ప్రశ్నలు వేసుకుంటూ తనలో తను నిశ్శబ్దంగా ఏడవటం తప్ప పెదవి విప్పి ఒక్కమాట చెప్పటానికయినా ధైర్యం చాలకపోయింది. ఎలా చాలుతుంది. పుట్టింట్లో తనేమయినా ఫ్రీ బర్డ్‌లా ఆడుతూ పాడుతూ పెరిగిందా..పంజరంలో పక్షిలా నాన్న అదుపాజ్ఞల్లో. అమ్మ..ఆడపిల్లలకోసం ప్రత్యేకంగా గిరిగీసి పెట్టిన ఆంక్షల్లో..బిక్కుబిక్కుమంటూ, ఉక్కిరిబిక్కిరవుతూ కాలం గడిపింది.

ఇద్దరక్కల పెళ్ళి చేసి ఉన్నదంతా పోగొట్టుకుని అప్పటికే విసిగిపోయిన నాన్న నా పెళ్ళి విషయం రాగానే అమ్మతో- ''సిగ్గులేకుండా వరసబెట్టికన్నావ్ నలుగురు ఆడపిల్లల్ని. వీళ్ళ పెళ్ళిళ్ళు చేయలేక నేను చస్తున్నాను. ఇవి కన్యాశుల్కం రోజులయినా బాగుండేది. ఒక్కొక్కదాన్నీ క్యూలో నిల్చోపెట్టి తెగనమ్మి ఏ పదిహేను, ఇరవై లక్షలో క్యాష్ చేసుకునే వాడ్ని'' అన్నాడు. ''అలా మాట్లాడటానికి మీకు సిగ్గులేదూ'' అని అమ్మ అంటే, ''మగపిల్లవాడ్ని వాళ్ళ తల్లిదండ్రులు అమ్ముకోవటం లేదూ. వాళ్ళకు లేని సిగ్గు ఆడపిల్లల తల్లిదండ్రులమయినంత మాత్రాన మనకెందుకుండాలి. అయినా ఆ సిగ్గేదో వాళ్ళను కనేటప్పుడు నీకు ఉండాల్సింది. మగపిల్లల తల్లిదండ్రులు కాలుమీద కాలేసుకుని దర్జావొలకబోస్తూ మరీ డబ్బులు గుంజుతుంటే, వాళ్ళకు వంగి వంగి దండాలు పెడుతూ 'ఆడపిల్ల తండ్రిని బాబూ' అంటూ వాళ్ళ అడుగులకు మడుగులొత్తాలంటే నాకెలా వుంటుందో, నా 'ఇగో' ఎంత దెబ్బతింటుందో నువ్వెప్పుడయినా ఆలోచించావా? గుండె మండినవాడు..ఆ

మంటలో ఏమయినా మాట్లాడతాడు. ఎంతపనయినా చేస్తాడు'' అని రంకెలేసేవాడు నాన్న. ఆ ఆక్రోశంలోని ఆవేదన నాకు అర్థమయినా, ఆ ఆవేదనలోనే అంతర్గతంగా దాగి ఉన్న ఆయన అసలు బాధ లీలగా నాకు కన్పించేది. ఆడపిల్లలకు కట్నాలిచ్చి పెళ్ళి చేయవల్సి రావటం ఆయనలోని బయటికి కనిపించే బాధ అయితే, తనకూ కొడుకులుండి తనూ అలా లక్షలు లక్షలు కట్నాలు గుంజి ఉన్న ఆస్తిని మరికాస్తంత పెంచుకోగలిగితే ఎంత బాగుండేది అన్న దుగ్ధ బయటికి కనిపించని మనసులోని బాధ.



ఆ బాధను ఆయన నోటినుంచే వచ్చిన 'కన్యాశుల్కం' అన్న మాటలే స్వయంగా ఆయన మనసును పట్టి ఇచ్చాయి. 'పెళ్ళి వ్యాపారం' అన్న ఆలోచన ఒకసారి మనసులో ప్రవేశించాక అమ్ముకోవటానికి ఆడపిల్లలయితేనేం? మగపిల్లలయితేనేం? కాలాన్ని బట్టి కాస్త అటూ- ఇటూ. ఈ వ్యాపారదృక్పథం పెళ్ళితో ఆగిపోదని అత్తవారింట్లో అడుగుపెట్టాక నాకు మరింత స్పష్టమయింది. ఆషాడ పట్టెలు, తొలి పండుగలు, అల్లుడి అలుకలు, లాంఛనాలు పేరిట ఆ దోపిడీ ఎంతోకాలం అలా సాగిపోతూనే వుంటుంది.

''శారదా? ఏంటి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?''

అన్న ఆయన మాటలకు ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాను.

''అస్తమానం అలా ఖాళీగా కూర్చుని ఆలోచించే బదులు ఏదయినా పనిచేస్తే నాలుగు డబ్బులయినా సంపాదించుకోవచ్చు కదా'' అన్నారు ఆయన షర్టు విప్పి వంకీకి తగిలిస్తూ. 'డబ్బు' అన్నమాట ఆయన నోట ఆరోజు నాకు కొత్తగా కాకపోయినా ఆ క్షణంలో మాత్రం వళ్ళు మండించింది.

'ఇంటెడు చాకిరీ చేస్తున్నాను. వంటమనిషిగా, పనిమనిషిగా, దోబీగా.. అయినా ఖాళీగా కూర్చుంటున్నానట. అదనంగా సంపాదించి తేవటం లేదని ఆరోపణ ఒకటి' ఉక్రోషం పట్టలేక ''ఏం పని చేసి సంపాదించమంటారు?'' అన్నాను. ఎదుటివాళ్ళ ఉక్రోషం, వ్యంగ్యం...ఇలాంటివి ఆయనకు అర్థం కావు. అందుకే మామూలుగా అన్నారు.

''మనసుంటే మార్గం వుంటుంది. సంపాదించాలన్న ఆలోచన ఒకటి ముందు కలిగితే మిషన్ కుట్టి సంపాదించవచ్చు, అప్పడాలు, వడియాలు చేసుకుని సంపాదించవచ్చు. ఇవన్నీ ఆడవాళ్ళు హాయిగా ఇంటిపట్టున కూర్చుని డబ్బు సంపాదించే పద్ధతులు''

నాకు వళ్ళు మండింది ఆ మాటలతో. ''పెళ్ళి మూలంగా డిస్ కంటిన్యూ అయిన నా చదువును కంటిన్యూ చేయాలనుకుంటున్నాను'' అన్నాను దృఢనిశ్చయంతో.

ఆ మాటలతో ఆయన కొంచెం ఖంగుతిన్నట్లుగా అనిపించింది. ''ఇప్పుడు అదొక ఖర్చు నాకు. పుస్తకాలు, ఫీజులు కాస్తవుతుందా?'' అని గొణగటం మొదలుపెట్టారు. నా మనసు చివుక్కుమంది. మళ్ళీ అంతలోనే ఏమనుకున్నారో ఏమో ''సరే..అలాగే చదువు'' అన్నారు. 'ఆ పర్మిషన్

డా. కొఠారి వాణీచలపతిరావు

వెనక ఏదో ఫ్యూచర్ ప్లాన్ వుండేవుంటుందని' అనిపించినా నా కోరిక తీరబోతున్నందుకు మాత్రం నాకు చాలా ఆనందం కలిగింది.

★ ★ ★

ఆరోజు ఉదయం పోస్టులో ఓ శుభలేఖ, ఓ ఇన్లాండ్ లెటరూ వచ్చాయి. ముందు శుభలేఖ విప్పి చూసాను. నా క్లోజ్‌ఫ్రెండ్ వాసంతి పెళ్లి. వరుడి పేరు సుధాకర్. పెళ్ళి బెంగుళూరులో. ఇంకో నాలుగు రోజులలోనే పెళ్ళి. కవర్ విప్పి చూస్తే అదీ వాసంతి దగ్గరి నుంచే. తప్పనిసరిగా తను తన భర్తతో కలిసి పెళ్ళికి రావాలని అర్థింపు, ఆజ్ఞ రెండూ జతకలిపి రాసింది.

ఉత్తరం మావారికి చూపిస్తూ ''మనం తప్పనిసరిగా ఈ పెళ్ళికి వెళ్ళాలి. నా క్లోజ్ ఫ్రెండ్. మన

పెళ్ళికి కూడా వచ్చింది'' అన్నాను.

నా ఎగ్జయిట్‌మెంట్, నా ఆనందం ఆయనలో ఇసుమంతయినా కదలిక తెచ్చినట్టు నాకనిపించ లేదు. ''బెంగుళూరంటే ఇక్కడుందా? బోలెడు చార్జీలు పెట్టుకుని పోవాలి. లోకల్ అయితే వేరు విషయంగానీ..'' అంటూ దీర్ఘం తీసారు. ''అలా అయితే మీరు రాకండి. నేను మాత్రం వెళ్ళితీ రాలి'' అంటూ 'ఇక్కడ పర్మిషన్ అవసరం లేదు' అన్నట్లు అర్థం వచ్చేలా సమాధానం కోసం ఆగ కుండా చకచకా వంటింట్లోకి వెళ్ళిపోయాను.

నా పంతం నెగ్గించుకుని రేపు పెళ్ళి అనగా బస్‌లో బెంగుళూరు ప్రయాణమయ్యాను. ఆయన ఏ కళనున్నారో ఏమో వెళ్ళేటప్పుడు బస్ దగ్గరికి వచ్చి ''అక్కడ ఇందిరానగర్‌లోనే మా ఫ్రెండ్ ఒకతను ఉంటాడు. బస్టాండుకు వచ్చి నిన్ను రిసీవ్ చేసు కుంటాడు. వాళ్ళ ఇంట్లో దిగి ఉదయాన్నే తయారై పెళ్ళికి వెళ్ళు..పెళ్ళి ఇంట్లో స్నానానికి తయారుకావటానికి ఇబ్బందిగా వుంటుంది'' అన్నారు.

''అలాగే'' అన్నాను క్లుప్తంగా ఆయన పేరు, అడ్రసు, ఫోన్ నెంబరు ఓ స్లిప్ మీద రాసి యిచ్చి ''నేను ఫోన్ చేసి చెబుతానులే'' అన్నారు ఆనం దంగా.

తెల తెలవారుతుండగా బస్సు బెంగుళూరు చేరింది. మావారు చెప్పిన గుర్తులుగల ఆ వ్యక్తి కోసం నా కళ్ళు వెతికాయి. ఇంతలో అతనే నన్ను వెతుక్కుంటూ వచ్చి ''మీరు ఫలానా కదూ'' అని అడిగాడు. ''అవునని'' ఎయిర్ బ్యాగ్ భుజానికి తగిలించుకుని వెళ్ళి అతనితోపాటు ఆటోలో కూర్చున్నాను. ఆటోలో ప్రయాణం చేసిన ఇరవై నిముషాలూ చాలా పొడిగా, ఫార్మాలిటీగా పలక రించి కుశల ప్రశ్నలు అడిగాడు అంతే. ఇంటి ముందు ఆటో ఆగింది. ఆటోకి నేనే డబ్బులి చ్చాను. 'నేనిస్తాను...ఉండండి' అని ఆయన మాటవరసకయినా అనలేదు. మెట్లెక్కి పైకి వెళ్ళాక ఆయన భార్యను పిలిచి పరిచయం చేసాడు. ఆవిడా అంతే. ముఖం మీదికి ఓ చిరున వ్వుని బలవంతాన తెచ్చిపెట్టుకుని ''కూర్చోండి. మంచి నీళ్ళు తాగుతారా? స్నానం చేస్తే బాత్‌రూమ్ అటువైపు వుంది'' అంటూ చాలా మెకానికల్‌గా ఆహ్వానం పలికింది. ఆ వాతావరణంలో అడుగుపె ట్టాక నాకు 'ఎందుకొచ్చానా?' అన్న భావం కలి గింది. అలాంటి చోటుకు నన్ను పంపించినందుకు ఎదురుగా లేని మావారి మీద ఎంతగానో కోపం వచ్చింది. ఘనీభవించినట్లున్న ఆ వాతావరణాన్ని కాస్త కరిగించి ప్రవహింపచేసే ప్రయత్నంగా నేనే చనువుగా ఇల్లంతా తిరిగి చూసాను. గలగలా మాట్లాడుతూ వాళ్ళూ మాట్లాడేలా చేసాను.

వంటింట్లో ఓ పద్దెనిమిదేళ్ళ అమ్మాయి బ్రేక్ ఫాస్ట్ తయారుచేయడంలో బిజీగా వుంది. ఒక పొయ్యిమీద దోసెలు వేస్తూ, మరో పొయ్యి మీద బ్రెడ్ ముక్కల్ని కాలుస్తోంది.

''వంటమ్మాయా'' అని అడిగాను ఉమగా పరి చయం చేయబడ్డ ఇంటావిడని.

''అవును. పి.జి.లు వుంటారు కదా. ఇక్కడ కుక్ తప్పనిసరి'' అంది.

''పి.జి.లు అంటే''

''పేయింగ్ గెస్ట్‌లు..చదువుకోసం, జాబ్ కోసం బెంగుళూరు వచ్చే అబ్బాయిలు, అమ్మాయిలు ఇలా ఏదో ఒక చోట పేయింగ్ గెస్ట్‌లుగా వుంటారు. మా ఇంట్లో కింద పోర్షన్లలో అంతా వాళ్ళే. ప్రస్తుతం పన్నెండు మంది వున్నారు. దగ్గర దగ్గర యాభై అరవై వేలు ఇన్‌కమ్ వుంటుంది నెలకి. ఇక్కడ పి.జి.లు లేని ఇల్లు కనబడదు మీకు'' అంది ఉమ.

ఇంతలో వెనక డోర్ నుంచి ఇద్దరు యువకులు వచ్చారు. కుక్‌ను ఉద్దేశించి ''అయిందా?'' అని అడిగారు. ''అయింది'' అంటూ కాల్చిన బ్రెడ్ ముక్కల్ని ఓ గిన్నెలో వేసి ఇచ్చింది ఆ అమ్మాయి. దోసెలు మాత్రం ఇవ్వలేదు. వాటిని ఆ ఇంట్లో వాళ్ళు తిన్నారు. నాకూ రెండు పెట్టారు. ''నాకు బ్రెడ్ చాలు'' అన్నాను కావాలనే.

''అవి పి.జిల కోసం'' అంది ఉమ.

''వాళ్ళకు రోజూ బ్రెడ్‌లేనా'' అప్రయత్నంగానే అడిగేసాను.

''వాళ్ళు ఏదుంటే అది పట్టుకెళ్ళి తినేస్తారు'' అని చాలా సింపుల్‌గా ఆమె సమాధానం చెప్పిన పద్ధతి నన్ను అబ్బురపరిచింది.

కుక్కర్ గిన్నెలో బియ్యం పోస్తోంది కుక్. ఒక గిన్నెలో పోసిన బియ్యం ఒక రకంవి. మరో గిన్నెలో పోసిన బియ్యం మరో రకంవి. విడివిడి డబ్బా ల్లోంచి వాటిని తియ్యటం, ఒకటి సన్నబియ్యం అయితే, మరొకటి ముదుగు బియ్యం కావటం నా దృష్టిలో అంతదూరం నుంచీ పడనే పడ్డాయి. పని వాళ్ళకయినా తిండి దగ్గర పక్షపాతం చూపించకూ డదన్న మాటను గౌరవించే వ్యక్తిని నేను. అలాం టిది చదువుకునే విద్యార్థులు...మన దేశ రేపటి పౌరులు, డేడ్యూటీ, నైట్‌డ్యూటీ అంటూ పగలూ, రాత్రులు కష్టపడి పనిచేసి, అలసి, సొలసి ఇంటికొచ్చే మన యువశక్తి పట్ల ఇంత అన్యా

## కొత్త రూమర్

'జయం' ఇచ్చిన స్ఫూర్తితో దూసుకుపోతున్న సదాపై కొత్త రూమర్లు ముసురుకు న్నాయి. తెలుగులో హిట్ అయిన జయం ఇప్పుడు తమిళంలో కూడా హిట్ కొట్టడంతో ఆమెకి ఆఫర్ల మీద ఆఫర్లు వచ్చిపడుతున్నాయి. ఇప్పుడామె తమిళ చిత్రాల్లో బిజీగా ఉంది. తమిళంలో ఆమె నటిస్తున్న 'వర్ణజాలం' సినిమా తర్వాత ఏ చిత్రంలో నటించాలో ఇంకా తాను నిర్ణయించుకోలేదని చెబుతున్న సదా తనపై ఈమధ్య వచ్చిన కొన్ని రూమర్ల గురించి పట్టించుకోనంటోంది. నేటిమేటి ఆటగాడు మహ్మద్‌కైఫ్‌ని తాను పెళ్ళిచేసుకుం టున్నానని వచ్చిన వదంతుల గురించి అడిగితే నవ్వుతోంది. 'తానిప్పటివరకూ కైఫ్‌ని చూడలేదు, మాట్లాడలేదు. అలాంటప్పుడు ఆయనతో నాకు పెళ్ళి అని ఎలా అంటు న్నారు' అని ఎదురుప్రశ్న వేస్తోంది.



యమా? ఇది ఒక రకంగా సంఘద్రోహం, దేశ ద్రోహం కాదూ..ఎంత బిజినెస్ అయినా మరింకెంత డబ్బు సంపాదన యావ అయినా మనిషై పుట్టాక ఉచ్చనీచాలు కొంతయినా ఉండొద్దూ. నా అంతరాత్మ నా మాట వినకుండా అలా ఎంతోసేపు గొంతు నొప్పి పుట్టేలా ఘోషించింది. తినే అన్నంతో వ్యాపారం చేసుకునే ఇల్లు రూపంలో వున్న ఆ 'దుకాణం'లో నాకు ఇంకొక్క క్షణం కూడా వుండబుద్ధి కాలేదు. 'అతిథిదేవోభవ' అంటూ ఇంటికొచ్చే అతిథిని గౌరవించే మన ప్రాచీన సంస్కృతి ఎక్కడికిపోయింది? ఉచితంగా ఆదరించకపోయినా ఫరవాలేదు, డబ్బులు తీసుకుని కూడా గడ్డి కూడు పెడితే ఎలా భరించడం..ఎలా క్షమించడం' అనుకున్నాను.


పెళ్ళికి ఇంకా చాలా టైమున్నా వెళ్ళాలి అంటూ చకచకా తయారై మొక్కుబడిగా 'థాంక్స్' ఒకటి చెప్పి బయటపడ్డాను.

ఆటోలో కూర్చోగానే పెళ్ళిలో నేను కలవబోతున్న స్నేహితులందరూ నా కళ్ళముందు మెదిలి పాడైపోయిన నా మూడ్‌ని తిరిగి పునరుద్ధరించారు. నాలో ఉత్సాహం మళ్ళీ ఉరకలు వేసింది.

నన్ను చూడగానే వాసంతి అమాంతం వచ్చి నన్ను కౌగిలించుకుంది.

''హమ్మయ్యా! వచ్చావా? వస్తావో రావో అని కంగారు పడ్డాను. మీవారు ఏరే'' అంటూ బయటికి తొంగి చూసింది.

''ఆయన రాలేదులే..ఏదో ఆఫీసు పని'' అని నేను అంటుండగానే రాధ, శ్రీలక్ష్మి, ''హాయ్! శారదా'' అంటూ పట్టలేని ఆనందంతో అమాంతం నన్ను చుట్టేసారు.



రాధ కాస్త లావయింది. శ్రీలక్ష్మి సన్నగా వుండేది ఇప్పుడు మరీ చీపురుపుల్లలా తయారయింది.

రాధకు పెళ్ళయి ఒక పాప కూడా ఉంది.

శ్రీలక్ష్మి పెళ్ళయిందిగానీ ఏ కారణం చేతనో భర్తనుండి విడిపోయింది.

''ఎలా ఉన్నారే?'' మెరిసే కళ్ళతో ఆ ఇద్దర్నీ, పెళ్ళికూతురి ముస్తాబులో వున్న వాసంతిని మార్చి మార్చి చూస్తూ ఉద్వేగంగా అడిగాను.

''ఇదిగో ఇలా ఉన్నాను'' అంది రాధ నవ్వుతూ...కాస్త లావయినా తన బాడీవంక బొటనవేలితో తమాషాగా చూపిస్తూ.

''నేను ఇలా ఉన్నాను'' అంది శ్రీలక్ష్మి తన చిటికెన వేలు చూపిస్తూ.

''నువ్వు మాత్రం అప్పటిలా అలాగే వున్నావ్ అందంగా. నీ అందం రహస్యం ఏమిటో చెప్పవా శారదా'' అంది వాసంతి నన్ను ఉద్దేశించి. ఆ ప్రశంసకు సమాధానంగా చిరునవ్వొకటి నవ్వి ఊరుకున్నాను. ఆ తరువాత టాపిక్ వాసంతి మీదకు మళ్ళింది.

''నాదేముంది కానీ నీ విషయాలు చెప్పు. మీ శ్రీవారి కబుర్లు చెప్పు..లవ్ మ్యారేజా, అరేంజ్డ్ మ్యారేజా? ఏం చేస్తారు ఆయన. ఎలా వుంటారు?'' అంటూ ప్రశ్నలతో దాన్ని ఉక్కిరిబిక్కిరి చేసాను.

''పెళ్లి చూపుల్లో..ఏమడిగాడే నిన్ను? ఆ తరువాత ఫోన్ టాక్, పిక్చర్, పార్క్ అంటూ ఏమయినా అడ్వాన్స్ అయ్యాడా?'' అంటూ చిలిపి ప్రశ్నలు వేసింది రాధ.

''ఆయన ఏదడిగితే అది ఇచ్చి..నీ అమాయకత్వం ఆయన ముందు చాటింపు వేసుకోలేదు కదా. ఆ తరువాత అలుసైపోతావ్..జాగ్రత్త'' అని హెచ్చరికలు చేసింది శ్రీలక్ష్మి.

మా మాటలకు సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ ''ఆయన అలాంటివారు కారే. కొద్దిసేపట్లో మీరే చూస్తారుగా'' అంది వాసంతి చాలాసేపు మేమలా వాసంతిని ఆటలు పట్టిస్తూనే వున్నాం. ఇంతలో 'పెళ్ళి కూతురేది?' అంటూ ముత్తయిదువలు వచ్చి వాసంతిని చెయ్యి పట్టి లోపలికి తీసికెళ్ళారు. నేను, రాధ, శ్రీలక్ష్మి మిగిలాం. చాప మీద ముగ్గురం కబుర్లలో మునిగిపోయాం చూస్తూ చూస్తుండగానే. స్నేహితులనందరినీ పేరు పేరున గుర్తుకు తెచ్చుకున్నాం. చిన్ననాటి ఆటపాటలు, అల్లర్లు, బాల్య చాపల్యాలు స్మరణకు తెచ్చుకుని మురిసిపోయాం.

## కొత్త జీవితం

సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడు ఏ మార్పులొస్తాయో ఎవరికీ తెలీదు. మీనాల్లాంటి కళ్లున్న మీనాకి ఒకప్పుడు టాలీవుడ్ బ్రహ్మరథం పట్టింది. రోజులన్నీ ఒకేలా ఉండవంటారు. ఇప్పుడు మీనా వంతొచ్చింది. కన్నడంలో ఇప్పుడామె కొత్త జీవితం కోసం ఎదురుచూస్తోంది. టాప్ బేనర్‌తోపాటూ కన్నడ సూపర్‌స్టార్‌తో కలిసి నటిస్తోందామె. ఇదిలా ఉంటే తమిళంలో ఆమె బి గ్రేడ్ హీరోయిన్‌గా చలామణీ అవుతోంది. కన్నడంలో మూడు చిత్రాల్లో నటిస్తోన్న మీనా ఓ చారిత్రాత్మక చిత్రం మహాసాధ్వి మల్లమ్మతోపాటూ నవశక్తి వైభవం చిత్రంలో నటిస్తోంది. కాలానుగుణంగా తన లైఫ్‌స్టయిల్‌ని మార్చుకుంటూ అటు తమిళం, ఇటు కన్నడ చిత్రాల్లో నటించడానికి కొత్త పరిచయాలు పెంచుకుంటోంది.

''ఆ..అన్నట్టు..శైలజ ఎక్కడుండే ఇప్పుడు? మీకు ఎప్పుడయినా కనిపించిందా..పొడుగ్గా, నాజూగ్గా, మంచి కాంప్లెక్షన్‌తో ముట్టుకుంటే మాసిపోతుందేమో అన్నట్టు వుండేది..తను'' అంటూ నేను ఇంకా ఏదో మాట్లాడుతూ వుండగానే వాళ్ళిద్దరి ముఖాల్లోనూ ఏవో విషాదఛాయలు కనిపించడం గమనించాను.

''శైలూ ఇప్పుడు చాలా దయనీయమైన స్థితిలో వుందే శరదా!'' అంది శ్రీలక్ష్మి.

''ఎలా ఉండే మనిషి ఎలా అయి

పోయిందో తెల్సా?'' అంది రాధ.

''ఏమయింది?'' ఆత్రుతగా ప్రశ్నించాను.

''ఎవడో ఓ మోసగాడు ప్రేమించానంటూ వెంటబడుతుంటే నిజమేననుకుని ఇంట్లో చెప్పకుండా అతని వెంట బయటికి వెళ్ళిపోయింది. అతడు దాన్ని అనుభవించినన్నాళ్ళు అనుభవించి బాంబేలో ఓ బ్రోతల్ హౌస్‌కు అమ్మేసాడట''

ఆ మాటలు నరాలు తెగిపోయేటంత టెన్షన్‌ను కలిగించాయి నాలో. ''ఈ విషయం మీకెలా తెల్సు?'' అన్నాను.

''అందరూ అనుకుంటుంటే విన్నాం'' అంది రాధ.

''వాళ్ళ పేరెంట్స్‌కు ఈ విషయం తెలియదా? పోలీస్ కంప్లయింట్ ఇవ్వచ్చు కదా?''

''తెలుసు..కానీ తెలియనట్టు నటిస్తున్నారు. బహుశా చెడిపోయిన దాన్ని తిరిగి తెచ్చి ఇంట్లో పెట్టుకోవటం ఇష్టంలేక కావచ్చు'' అంది శ్రీలక్ష్మి.

శైలజ రూపం నా కళ్ళముందు మెదలగానే ఎవరో గట్టిగా పట్టి నా హృదయాన్ని మెలితిప్పుతున్నంత బాధ కలిగింది నాలో. ఆడది అంగడి సరుకుగా మారిపోవటం ఆమె శరీరం..ఓ భోగవస్తువుగా పబ్లిక్ ప్రాపర్టీ కావటం ఈ సమాజంలో ఈరోజు కొత్తకాదు. కానీ ఎక్కడో వినటం, ఏ పుస్తకంలోనో పేపర్లోనే చదవటం, ఏ సినిమాలోనో చూడటం తప్ప ఇంత దగ్గరిగా ఆ ఘోరాన్ని..దాని తాలూకు బాధను అనుభవించలేదు. అందుకే అంత వ్యధ.

ఆలోచనలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేసాయి. ఎంతో మనస్తాపానికి గురిచేసాయి. నేను అలాంటి స్థితిలో ఉండగానే ఎవరో ఒకావిడ పట్టుచీర పరపరలాడుతుండగా అక్కడికి వచ్చి ''పెళ్ళికూతురు ఫ్రెండ్స్ మీరేనా? అది పిలుస్తోంది మిమ్మల్ని'' అనగానే ముగ్గురం లేచి భారంగా అడుగులేస్తూ లోపలికి వెళ్ళాం. ముఖాల్లో పెళ్ళి ఉత్సాహం, ఆ సందడి, సరదా తిరిగి తెచ్చుకోవటానికి మేము చాలా చాలా ప్రయత్నం చేయవలసి వచ్చింది.

★ ★ ★

నా డిగ్రీ పూర్తి అయింది. ఫస్ట్ క్లాసులో పాసయ్యాను.

నా ఆనందం అంతా ఇంతా కాదు. చదువుకోవాల్సిన వయసులో, ఆ సమయంలో ఏవో కారణాల వల్ల చదువుకోలేకపోయినా ఇప్పుడు కాస్త ఆలస్యంగానయినా నా కోరిక తీర్చుకోగలుగుతున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది.



రిజల్ట్స్ వచ్చిన రోజే మావారు అన్నారు- ''ఇంక ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టు'' అని.

''లేదు. నేను పి.జి. చదువుతాను'' అన్నాను దృఢ సంకల్పంతో.

''జీవితమంతా ఇంక ఇలా చదువుతూనే వుంటే ఉద్యోగం చేసి నువ్వు సంపాదించేదెప్పుడు?'' అన్నారు.

''ఇప్పుడు నా సంపాదన లేకపోతే ఇల్లు గడవని పరిస్థితి లేదుగా. పి.జి. చదివితే ఇంకొంచెం పెద్ద ఉద్యోగం దొరుకుతుంది'' అన్నాను. ఆ మాటలు మావారిని కొంత నిరాశ పరిచినట్లు ఆ కళ్ళల్లోని భావాలు చెప్పక చెప్పాయి. ఇంకా రెండు సంవత్సరాలు ఎదురుచూడాలి, నా సంపాదన కోసం. అదనపుభారం నా పుస్తకాలు, ఫీజులు. చదివే చదువుకు ఆయన లక్ష్యం సంపాదన.

కానీ నా లక్ష్యం వ్యక్తిత్వ వికాసం, విజ్ఞాన సముపార్జన. ఆ తరువాత వీలును బట్టి అవకాశాన్ని బట్టి సంపాదన. అందుకేనేమో నాకు తెలియకుండానే నా కంఠంలో 'ఇది నా నిర్ణయం' అన్నట్లు అభిప్రాయ ప్రకటన ధ్వనిస్తోంది. బహుశా ఆ కారణం వల్లనే కాబోలు ఆయన నాతో వాదనకు దిగటం లేదు. 'చదువుకోవద్దు' అని శాసించటం లేదు. ఒకే మాట..చెప్పే పద్ధతిని బట్టి అది ఎదుటివాళ్ళ మీద ప్రభావం చూపిస్తుందని అనుభవపూర్వకంగా నాకు అర్థమయింది. ఆ రాత్రి- ఇద్దరం కలిసి డిన్నర్ చేస్తుంటే..నా కంచంలోని సన్నబియ్యం అన్నం..నోటికి రుచిగా తగులుతున్న కూరలు..బెంగుళూరులోని పి.జి. విద్యార్థుల పాట్లను తిరిగి గుర్తుకు తెచ్చాయి. కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేసే అలవాటు గనుక మాటల సందర్భంలో ఆయన స్నేహితుడి ఇంటి వాతావరణాన్ని, పి.జి.ల బిజినెస్‌ను ఆయనకు పూసగుచ్చినట్లు చెప్పాను.

అలవాటు ప్రకారం 'యూ ఆర్ సో సెన్సిటివ్'తో మొదలుపెట్టి ''భలే బిజినెస్ కదా, కష్టపడకుండా ఇంట్లో కూర్చుని వేలకు వేలు సంపాదిస్తున్నాడా వాడు? అవీ తెలివితేటలంటే. కిలో ఇరవై రూపాయలు పెట్టి బియ్యం, కాస్ట్‌లీ కూరగాయలు, పలావులు, పంచదార మిఠాయిలు పేయింగ్ గెస్ట్‌లకు పెట్టుకుంటూ పోతే పదిరోజులు కాకుండానే వాడు దివాలా తీసి వుండేవాడు'' అంటూ బిజినెస్ ఈజ్ బిజినెస్ అన్న ముగింపు వాక్యంతో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఎవరన్నా బాగా సంపాదిస్తున్నారంటే ఆయనకు వెర్రి ఆనందం కలుగుతుంటుంది.

ఆ విషయాన్ని అనేకసార్లు గమనించిన నేను ఈసారి మాత్రం ఆయన అలా మాట్లాడుతుంటే వాదనకు దిగకుండా ఉండలేకపోయాను.

''బిజినెస్ అంటే మీ దృష్టిలో మంచి చెడుల విచక్షణ లేనిది. మానవత్వం

## సమకాలీనం

**బాలీవుడ్‌లో అవకాశాల మాట ఎలా ఉన్నా చిన్నితెరపై కన్పించాలని ఉవ్విళ్ళూరే తారలెక్కువైపోయారీరోజుల్లో. అందాలభామ రవీనా ఇప్పుడు చిన్నితెరపై కూడా వెలుగులు విరజిమ్మడానికి సిద్ధమైంది. ఇదిలా ఉంటే లక్కీ అలీ హీరోగా హన్సాల్ మెహతా కొత్త చిత్రం పోస్ట్‌కార్డ్స్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది రవీనా. ఈ చిత్రం కొన్ని వాస్తవిక ఘటనల ఆధారంగా నిర్మితమవుతోంది. మంచి రొమాంటిక్ చిత్రంగా తయారవుతున్న పోస్ట్‌కార్డ్స్ మంచి రొమాంటిక్ చిత్రం అంటున్నారు. రవీనా ఇమేజ్‌కి తగ్గట్టుగా కమర్షియల్ అంశాలతో తీర్చిదిద్దుతున్నారు. అంటే ఈ చిత్రంలో రవీనాని కొత్త గెటప్‌లో చూడొచ్చన్నమాట.**

మచ్చుకైనా కనిపించనిదీ అనా..''

''అవన్నీ పెట్టుకుంటే బిజినెస్ చెయ్యలేరు ఎవరేనా''

''ఎందుకు చెయ్యలేరు..ఎన్నుకున్న రంగం, చేస్తున్న పని ఏదయినా అందులో నీతి నియమాలు, ఓ క్రమశిక్షణ, సక్రమ పద్ధతులు లేకుంటే దాన్ని లోకం ఆదరిస్తుందా? మనిషి మనుగడ సాగించటానికి సంపాదన చాలా అవసరం. నిజమే. దైనందిన అవసరాలు, దర్జా, దర్పం, విలాసవంతమైన జీవితం వీటన్నింటి విషయంలో డబ్బు ప్రధాన పాత్ర వహిస్తుంది. ఒప్పుకుంటాను. అందుకని మనిషి తన మనిషితనాన్ని, మంచితనాన్ని, మానవత్వాన్ని తోసిరాజని అన్యాయంగా అక్రమంగా ఆర్జించాలా? అలా ఆర్జించిన డబ్బు మనిషికి సుఖాలను ఇవ్వగలదేమోగానీ శాంతిని, సంతోషాన్ని, ఆత్మతృప్తిని ఇవ్వగలదా?'' అని అంతవరకు నేను పడిన బాధను, మథనను ఆయన ముందుంచుతూ ఊరటతో కూడిన సమాధానం కోసం ఆశగా చూసాను.

కానీ ఆయన మాత్రం చిరునవ్వులు చిందిస్తూ ''యూ ఆర్ సో సెన్సిటివ్'' అన్నారు అలవాటయిన ధోరణిలో. నేను ఆశ్చర్యపోయాను. సీరియస్ విషయాలను కూడా కొంతమంది తేలిగ్గా తీసుకుని అలా ఎలా నవ్వగలుగుతారో నాకు అర్థం కాలేదు.

## గ్రేసీ తెలివి

**'కాదంటే అవుననులే' అన్నట్టుగా ఒకరు కాదంటే మరొకరు అవునంటూ ఆఫర్లు ఎగరేసుకుపోతుంటారు. గ్రేసీసింగ్ ఇప్పుడలాగే చేసింది. టాప్ హీరోయిన్ ఐశ్వర్యారాయ్ కాదన్న ఓ సినిమాలో నటించేందుకు ఓకే అనేసింది. దాక్టర్ సుమన్ మున్నాబాయ్ ఎంబిబియస్ సినిమాలో మొదట ఐశ్వర్యారాయ్‌ని హీరోయిన్‌గా అనుకున్నారు. అయితే ఏవో కారణాల వల్ల ఐస్ ఈ ఆఫర్‌ని తిరస్కరించింది. ఇప్పుడు ఆ స్థానంలో గ్రేసీసింగ్ నటించేందుకు ఒప్పుకుంది. 'ఈ సినిమా గురించి వినకుండానే ఓకే చేసేశాను. సినిమా సూపర్‌హిట్ అయ్యే అవకాశాలు బోలెడున్నాయి' అంటోంది గ్రేసీ. అసలే ఆఫర్లు తక్కువగా ఉన్న ఈరోజుల్లో ఇలా అవకాశాలు వెదుక్కుంటూ రావడం అదృష్టమే మరి. అవకాశాల్ని తెలివిగా వినియోగించుకోవడంలో గ్రేసీ ముందంజలోనే ఉంది.**



ఉదయం లేవగానే పేపర్ తెరిస్తే గుండెలు బాదుకుని ఏడ్వాలనిపించేటంతటి దారుణ వార్తలు. వ్యాపార రాక్షసి భయంకరమైన కోరలు, కొమ్ములతో కనబడ్డ వాళ్ళనందర్నీ కబళించడానికి నోరు తెరుచుకుని నట్టనడివీధిలో కరాళనృత్యం చేస్తూ వస్తున్నట్లు ఒక భయానక భావన కలుగుతుంది.

తినే తిండిలో కల్తీ, తాగే నీళ్ళలో..దప్పిక తీర్చే శీతల పానీయాల్లో కల్తీ, వచ్చిన రోగాలను పోగొట్టుకోవడానికి వాడే మందుల్లో సైతం కల్తీ. కల్తీ లేనిదెక్కడ? మోసం జరగంది ఎక్కడ?

వ్యాపారం అంటేనే కల్తీ..మోసమా?

అవిలేంది వ్యాపారం లేదా? ఇబ్బడిముబ్బడిగా లాభాలు సాధించటం కుదరదా?

ఈ అత్యాశకు, ఈ దురాశకు అంతం ఎప్పుడు? లోలోన ఆక్రోశిస్తోంది నా హృదయం. నాలాగే నిత్యం ఎందరి హృదయాలో ఆక్రోశిస్తున్నాయని నాకు తెల్సు. అయినా ఏం చేయగలం? జనావాసాలు, జనారణ్యాలుగా మారి గొంతెత్తి పిలిచినా పలికే నాథుడు లేని ఈ వింత సంస్కృతిలో ఎంత ఆవేదనయినా అరణ్యరోదనే కదా- పరి పరి విధాల నా మనసు ఇలా పరితపిస్తుంటే అన్నారు ఆయన.

''ఈరోజు పేపరు చదివావా నువ్వు?'' అని.

ఉదయం లేవగానే పేపర్ చదవటం నాకు అలవాటు. కానీ ఆ రోజు సగం చదివేసరికి ఎవరో వచ్చారు.. ఏదో పనిబడింది. దాంతో దాన్ని మళ్ళీ కంటిన్యూ చేయడానికి కుదరలేదు. అదేమాట ఆయనతో అన్నాను.

''ముందు ముందు మన దేశంలో మదర్‌మిల్క్ డెయిరీలు కూడా రాబోతున్నాయట. అక్కడెక్కడో అప్పుడే ఆరంభం కూడా అయిందట''

నా మనసు ఉలిక్కిపడింది ఆ మాటలకు.

''మదర్ మిల్క్ డెయిరీలా?''

''అవును. తల్లిపాలలో పోషక పదార్థాలు చాలా వున్నాయని గుర్తించి వాటిని వినియోగించుకోవటం కోసం సీసాల్లో స్టోర్ చేస్తున్నారట. వాటితో బేబీ ఫుడ్ తయారుచేస్తున్నారనుకో ప్రస్తుతం. ఆ తరువాత..ఆ పాలతో ఏమేం మిల్క్ ప్రోడక్ట్స్ తయారుచేసి మార్కెట్‌లో అమ్మవచ్చో ఆలోచిస్తారు బహుశా'' అన్నారు మావారు నవ్వుతూ..నావంక చూసి.

ఆ చూపులు నా వళ్ళంతా సూదులు గుచ్చాయి. ఆ నవ్వు నాలోని స్త్రీత్వాన్ని పరిహసించినట్లుగా అనిపించింది.

ఆడదంటే ఎంత అలుసు ఈ మగవాడికి?

స్త్రీ అంటే ఎంత చులకన ఈ సమాజానికి.

అందుకనే ఆమెను అంగడి బొమ్మను చేసి డబ్బులిచ్చి కొనుక్కుంటున్నారు. ఆడదాని మానం, అమ్మపాలు అమ్మక చెల్లని వస్తువులైపోయాయి. అసలు ఈ సమాజమే ఒక పెద్ద విఫణి వీధి. అందులో దాదాపు ప్రతి వ్యక్తీ ఓ వ్యాపారస్థుడే. అమ్మటం, కొనటం అతని నిత్యకృత్యాలు.

ఆ పెద్ద మార్కెట్ బజారులో అమ్ముడుపోని వస్తువులేదు. వినియోగదారుడు కొనని వస్తువు లేదు. ఒక్కోసారి నీతి, న్యాయం, దయ, ధర్మం, మంచితనం, మానవత్వం అన్నీ..అన్నీ కిలోలలెక్కన, క్వింటాళ్ళ లెక్కన యథేచ్ఛగా, విచ్చలవిడిగా అమ్ముడుపోతూ వుంటాయి. అధిక లాభాలు గడించాలంటే, మనిషి దేన్నయినా అమ్మటానికి సిద్ధంగా ఉంటాడు.

అలాగే పెట్టుబడిగా రూపాయికీ, అర్థకీ దేన్నయినా కొనటానికీ సిద్ధంగా ఉంటాడు. నట్టనడిరోడ్డు మీద రక్తం కొనగలడు, బతికుండానే మనిషి అవయవాలను కొనగలడు, పేదలపిల్లలను కొనగలడు, ఫోర్జరీ చేసిన నకిలీ సర్టిఫికెట్లనూ కొనగలడు. రూపాయిపెట్టి కొని వంద సంపాదించటం, వందపెట్టి కొని వేలు, లక్షలు సంపాదించటం వ్యాపారధర్మం. బక్కప్రాణిని బలిసిన ప్రాణి పీక్కుతినే మృగధర్మంలా ఈ వ్యాపార (అ) ధర్మమూ ఇలాగే సాగితే ఈ భూమి మీద మనిషి మనుగడ ఇక సాగేదెలా? ఈ భయంకర వ్యాపారదృక్పథం నుంచి మనిషి మానవతా దృక్పథం వైపు మరలేది ఎప్పుడు..ఎలా? సెన్సిటివ్‌గా ఆలోచించకుండా ఎలా?